బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో మాజీ మంత్రి సబితారెడ్డి, పరిగి మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు

కేటీఆర్‌ను కలిసిన బీఆర్ఎస్ నాయకులు

పరిగి, అక్టోబర్ 5: మహేశ్వరం నియోజకవర్గం కందుకూరులో శనివారం జరిగిన రైతు ధర్నా కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో పాటు మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పరిగి బీఆర్ఎస్ నాయకులు వారిని కలిశారు. కలిసిన వారిలో పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సురేందర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆంజనేయులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ భాస్కర్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ వెంకటయ్య, నాయకులు రవికుమార్, తాహెర్‌అలీ, మీదిగడ్డ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

ఎస్పీ కార్యాలయంలో వెంకటస్వామికి నివాళి

వెంకటస్వామి జయంతి వేడుకల్లో పాల్గొన్న పోలీసులు

వికారాబాద్, అక్టోబర్ 5: స్థానిక ఎస్పీ కార్యాలయంలో శనివారం కేంద్ర మాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి జయంతిని నిర్వహించారు. ఎస్పీ నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, ఆర్ఐ డేవిడ్ , డీపీవో సిబ్బందితో కలిసి ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ.. గడ్డం వెంకటస్వామి ఎమ్మెల్యేగా, ఎంపీగా, కేంద్ర మంత్రిగా ప్రజలకు ఆదర్శ పాలన అందించి చెరగని ముద్ర వేశారన్నారు. నేటి తరాలకు ఆయన జీవితం స్ఫూర్తిగా నిలుస్తుందని కొనియాడారు. కార్యక్రమంలో బీ సెక్షన్ సూపరింటెండెంట్ మోహనప్ప, ఎస్సైలు, ఆర్ఎస్సైలు, డీపీవో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీసీఐ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

తాండూరు రూరల్, అక్టోబరు 5: తాండూరు సీసీఐలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీసీఐ జనరల్ మేనేజర్ అమిత్ నిరంజన్‌కు శనివారం మాజీ ఎంపీటీసీ రాజ్‌కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జర్నప్ప వినతిపత్రం అందజేశారు. కార్మికులకు సంబంధించి ఆలవెన్సులు వెంటనే ఇచ్చేలా కృషి చేయాలని కోరారు. అందుకు జనరల్ మేనేజర్ అంగీకరించారని వారు తెలిపారు.

సీసీఐ జనరల్ మేనేజర్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఆడుతూ.. పాడుతూ..

- ఘనంగా బతుకమ్మ సంబురాలు
- పాల్గొన్న మహిళలు, విద్యార్థినులు

వికారాబాద్, అక్టోబర్ 5 : తెలంగాణ సాంప్రదాయ పండుగ అయిన బతుకమ్మలతో మహిళలు విదేశీ వైద్యులకు స్వాగతం పలికారు. శనివారం వికారాబాద్ మండల పరిధిలోని మదన్‌పల్లిలో సత్యసాయి ట్రస్టు ద్వారా విదేశీ వైద్యులతో వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా బతుకమ్మ సంబురాలను ఘనంగా జరుపుకొన్నారు. ప్రకృతి సిద్ధంగా లభించే పూలతో బతుకమ్మను తయారు చేసి పూజించే విధానంపై విదేశీ వైద్యులు సంతోషం వ్యక్తం చేశారు. 9 రోజుల పాటు బతుకమ్మలను వివిధ రూపాల్లో కొలవడం ఆనవాయితీగా వస్తుందని, మహిళలకు ఇష్టమైన పండుగ అని అధికారులు వారికి వివరించారు. అనంతరం ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో గ్రామస్తులకు వైద్య పరీక్షలు చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో వినయ్‌కుమార్, గ్రామస్తులు పాల్గొన్నారు.

వికారాబాద్ : బతుకమ్మ సంబురాల్లో పాల్గొన్న మహిళలు

పరిగిలో..

పరిగి, అక్టోబర్ 5: పరిగి పట్టణంలోని మైసమ్మ ఆలయం ఆవరణలో శనివారం అనంత పద్మనాభ మహిళా సంఘం ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించారు. రంగురంగుల పూలతో బతుకమ్మలు తయారుచేసి పూజలు నిర్వహించారు. బతుకమ్మ పాటలు పాడుతూ సంబురాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో మహిళా సంఘం నాయకురాళ్లు భాగ్యలక్ష్మి, పార్వతమ్మ, అనంతమ్మ, బాలమణి, నాగమణి, పద్మమ్మ, లక్ష్మి, సునిత, జయశ్రీ, సుజాత, లావణ్య, మంజుల, సువర్ణ, లహరి, విజయలక్ష్మీ, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

పెద్దేముల్‌లో..

పెద్దేముల్, అక్టోబర్ 5: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించారు. కళాశాల విద్యార్థినులు, మహిళా అధ్యాపకులు రంగు రంగు పూలు, గునుగు పూలతో బతుకమ్మలను సర్వాంగ సుందరంగా పేర్చారు. కళాశాల మైదానంలో ఉంచి బతుకమ్మ ఆటాపాటలతో సందడి చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నర్సింహులు, అధ్యాపకులు మక్బూల్, అన్వర్, రమేశ్, మాధవ రెడ్డి, అనిల్‌తదితరులు పాల్గొన్నారు.

పరిగి: బతుకమ్మ ఆడుతున్న మహిళలు

పెద్దేముల్ : బతుకమ్మ సంబురాల్లో పాల్గొన్న కళాశాల సిబ్బంది, విద్యార్థినులు

రికార్డుల్లో తప్పులు లేకుండా చూసుకోవాలి

పూడూరు, అక్టోబర్ 5: రైతులకు సంబంధించిన భూ రికార్డుల్లో తప్పులు లేకుండా చూడాలని వికారాబాద్ ఆర్డీవో వాసుచంద్ర తెలిపారు. శనివారం తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు కార్యాలయం చుట్టూ తిరగకుండా వారి భూ సమస్యలు త్వరితగతిన పరిష్కరించేలా కృషి చేయాలని తెలిపారు. రెవెన్యూ అధికారులు సమయపాలన పాటించాలని వివరించారు. కార్యాలయంలో పాత రికార్డులను సక్రమంగా భద్రపరచాలని సూచించారు. ప్రతి గ్రామంలో డిజిటల్ రేషన్ కార్డులను త్వరలోనే ప్రభుత్వం పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ భరత్, డిప్యూటీ తహసీల్దార్ కిశోర్ తదితరులు ఉన్నారు.

గ్రామాభివృద్ధికి నిధులు కేటాయించాలి

కొడంగల్, అక్టోబర్ 5: దుద్యాల్ మండల పరిధిలోని కుదురుమల్ల గ్రామాభివృద్ధికి నిధులు కేటాయించాలని గ్రామస్తులు శనివారం ఎంపీ డీకే అరుణను కోరారు. ఎంపీ కొడంగల్ పర్యటనలో భాగంగా కుదురుమల్ల వాసులు ఎంపీని కలిసి గ్రామ పరిస్థితిని వివరించారు. గ్రామం చుట్టూ రెండు కిలోమీటర్ల దూరం వరకు కందకం ఉందని, దాన్ని పూడ్చి డ్రైనేజీలు నిర్మించాలని తదితర అభివృద్ధి పనులు చేపట్టాలని కోరారు. స్పందించిన ఆమె అభివృద్ధిపై త్వరలో చర్యలు తీసుకోనున్నట్లు హామీ ఇచ్చారని గ్రామస్తులు తెలిపారు. కార్యక్రమంలో శ్రీనివాస్, వెంకటేశ్, సాయిలు, నరేశ్, శ్రీనివాస్ తదతరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక కృషి

బీటీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్నరాజేశ్‌రెడ్డి

బొంరాస్‌పేట, అక్టోబర్ 5: గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నదని గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ రాజేశ్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్-బీజాపూర్ జాతీయ రహదారి నుంచి మైసమ్మగడ్డతండా వరకు, జాతీయ రహదారి నుంచి భోజన్నగడ్డతం డా వరకు రూ.1.54 కోట్ల తో నిర్మించే బీటీ రోడ్డు పనులను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల పరిధిలోని అన్ని గ్రామాలు, తండాలకు బీటీ రోడ్లు నిర్మించి ప్రజలకు రవాణా సౌకర్యం కల్పించడానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తున్నదని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సింహులుగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ జయకృష్ణ, నాయకులు వెంకట్రాములు గౌడ్, రాంచంద్రారెడ్డి, నర్సింహులు నాయుడు, అంజిల్‌రెడ్డి, మల్లేశ్ పాల్గొన్నారు.

పురుగు మందు వాడకంలో జాగ్రత్తలు తప్పనిసరి

మాట్లాడుతున్న ఏఈవో సంజీవ్ రాథోడ్

ధారూరు, అక్టోబరు 5: పురుగు మందు వాడకంలో రైతులు తప్పనిసరిగా పలు జాగ్రత్తలు తీసుకోవాలని గురుదోట్ల క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి సంజీవ్ రాథోడ్ అన్నారు. శనివారం మండల పరిధిలోని గురుదోట్ల గ్రామంలోని క్లస్టర్ రైతు వేదికలో రైతులకు పురుగు మందు వాడకంలో తీసుకోవాల్సిన జాగ్రతలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పంటలను ఆశించిన పురుగుల నివారణకు మందులను పిచికారీ చేస్తున్న సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. పంటలపై మందు పిచికారీ చేస్తున్న సమయంలో రైతులు తప్పకుండా మోకాలి వరకు ష్యూ తొడగాలని, చేతులకు గ్లౌజ్ వాడాలని, కొబ్బరి నూనె మోకాలికి, చేతులకు రాసుకోవాలన్నారు. కంటికి అద్దాలు, తలపై క్యాప్, మూతికి మాస్క్ ధరించాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు సాయిలు, సునీల్, పుల్యానాయక్, చంద్రయ్య పాల్గొన్నారు.

B.Ed
2024-2025 'B' Category Admissions, Eligibility as per TSEdCET/TSCHE Last Date:09-10-2024
PRAGNA COLLEGE OF EDUCATION
(Recognition by NCTE, Affiliated to Osmania University, Hyd)
Seetharampet (vill), Ibrahimpatnam (M), Ranga Reddy Dist-501 506
Ph: 9848066101, 7013983302

PUBLIC NOTICE

It is hereby informed to all the General Public Notice that my client **Sri MANNE SHASHI KANTH REDDY, S/o. MANNE VENKAT REDDY,** intend to purchase the Residential Open Land bearing Plot No. 106 admeasuring 240 Sq.yards., Plot No. 107 admeasuring 240 Sq.yards and Plot No. 322 admeasuring 240 Sq.yards in all admeasuring 720 Sq.yards or 602.01 Sq.mtrs. in Survey Nos. 69/ఆ, 70/ఆ, 79/ఆ, 79/ఇ, 79/ఇ and 79/ఈ, situated at Munuganoor Village, Abdullapurmet Revenue Mandal, under Turkayamjal Municipality, Ranga Reddy District, Telangana State, Registration Sub-District Vanasthalipuram and Plot Nos. 106 and 107 are bounded on North: Neighbour's Land, South: 30' Wide Road, East: Plot No. 105 and West: Neighbour's Land & Plot No. 322 bounded on North: Plot No. 323, South: Plot No. 321, East: Neighbour's Land and West: 30' Wide Road, from **Smt. YELMINETI LAXMAMMA, W/o. Late. YELMINETI NARASIMHA REDDY,** for valid sale consideration and also paid part sale consideration to her.

If any person or persons, Banks or Financial Institutions having any concern, claim, right, interest or whatsoever with regard to the Schedule Property, they may put forth their objections with valid evidence within (15 DAYS) **FIFTEEN DAYS** from the date of this publication, failing which my client will proceed with getting executed the Sale Deed either in his favour or his nominees and any objections received consequent to the scheduled time herein above will not be entertained. Hence, this public notice.

Sd/- DOMALAPALLY NARSIMHA, Advocate
H.No. 6-135/2/9, Road No. 6,
Manjunatha Nagar, Sri Ram Nagar Colony,
Pasumamla, Abdullapurmet,
Ranga Reddy Dist.-501 505, T.G.,
Phone No. 9347258521.

నేడు బహుజన బతుకమ్మ సంబురాలు

పూడూరు, అక్టోబర్ 5: దామగుండం రామలింగేశ్వరస్వామి ఆలయం వద్ద ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు బహుజన బతుకమ్మ కార్యక్రమం నిర్వహిస్తున్నామని జేఏసీ చైర్మన్ దేవనోనిగూడెం వెంకటయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా జిల్లాలోని మేదావులు, ఉద్యమకారులు, కళాకారులు, యువజన సంఘాల సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

దరఖాస్తుల ఆహ్వానం

కొడంగల్, అక్టోబర్ 5: మున్సిపల్ పరిధిలోని పాత కొడంగల్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన గిరిజన గురుకుల పాఠశాలలో ఖాళీగా ఉన్న అతిథి ఉపాధ్యాయ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాలలో పీజీటీ గణితం 1, పీజీటీ బయో సైన్స్ 1, పీజీటీ సోషియల్ పాఠ్యాంశాలకు సంబంధించిన పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ఈ నెల 19వరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. 21న హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్ మానస హిల్స్ ప్రధాన కార్యాలయంలో డెమో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆయా సబ్జెక్టుల్లో పీజీతో పాటు బీఈడీ అర్హత ఉండాలని సూచించారు. ఆసక్తి, అర్హత ఉన్న అభ్యర్థులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

పెద్దేముల్, అక్టోబర్ 5: మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఆదివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2.30 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని తాండూరు విద్యుత్ డీఈ భాను ప్రసాద్ తెలిపారు. తాండూరు ట్రాన్స్‌కో ఉపకేంద్రంలో మరమ్మతులు చేపడుతుండడంతో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నామని తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఉపకార వేతనాలపై విద్యార్థులకు అవగాహన

మర్పల్లి కళాశాలలో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న తుల్జారాం గౌడ్

మర్పల్లి, అక్టోబర్ 5: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉపకార వేతనాలపై శనివారం వార్డెన్ తుల్జారాం గౌడ్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 5వ తరగతి నుంచి 8 వరకు ఏడాదికి బాలురకు రూ.1,000, బాలికలకు రూ.1,500, 9, 10 తరగతుల విద్యార్థులకు రూ.9వేలు, ఇంటర్ విద్యార్థులకు రెండేండ్లకు కలిపి రూ.5వేలు అందజేస్తారని తెలిపారు. ఈ ఉపకార వేతనాల కోసం ఎస్సీ విద్యార్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈబీసీలు మాత్రం పూర్వ విధానంలోనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ఓయూ అంతర్ కళాశాలల ఫెన్సింగ్ చాంప్ బాబిరెడ్డి

హైదరాబాద్, ఆట ప్రతినిధి అక్టోబర్ 5: ఉస్మానియా యూనివర్సిటీ అంతర్ కళాశాలల ఫెన్సింగ్ చాంపియన్‌షిప్ టైటిల్‌ను వికారాబాద్ కేవీఎం కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ విద్యార్థిని బాబిరెడ్డి సొంతం చేసుకున్నది. ఎ.శిరీష, జి.శ్రీజ (తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెంటల్ కళాశాల)లు రెండు, మూడు స్థానాలను దక్కించుకున్నారు. విజేతలకు ఉస్మానియా యూనివర్సిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాజేశ్ కుమార్, నిర్వాహక కార్యదర్శి దీపాల, తదితరులు బహుమతులు అందజేశారు.

ఓయూ అంతర్ కళాశాలల ఫెన్సింగ్ చాంప్ విజేతలకు బహుమతులు అందజేస్తున్న ప్రొఫెసర్ రాజేశ్ కుమార్

విద్యుత్ అధికారిపై చర్యలు తీసుకోవాలి

వికారాబాద్‌లోని విద్యుత్ శాఖ ఎస్ఈకి ఫిర్యాదు చేస్తున్న అబ్దుల్ రజాక్

వికారాబాద్, అక్టోబర్ 5: తాండూరు విద్యుత్ అధికారిపై చర్యలు తీసుకోవాలని శనివారం ఆ శాఖ ఎస్ఈకి తాండూరు పట్టణవాసి అబ్దుల్ రజాక్ ఫిర్యాదు చేశారు. భూ వివాదం కోర్టు కేసుల్లో కొనసాగుతున్నప్పటికీ ఆ భూమికి విద్యుత్ మీటరు ఎలా ఇస్తారని విద్యుత్ అధికారులను ప్రశ్నించారు. తాండూరు మున్సిపల్ పరిధిలోని సర్వే నెం.51లో ఉన్న భూమి కోర్టు కేసులో ఉన్నప్పటికీ కొత్త విద్యుత్ మీటర్ మంజూరు చేశారని తెలిపారు. మీటర్ మంజూరు చేసిన తాండూరు విద్యుత్ అధికారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

హత్య కేసులో నిందితురాలి అరెస్టు

పోలీసుల అదుపులో నిందితురాలు

ధారూరు, అక్టోబర్ 5: కోట్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిదిలో గత నెల 25న శ్రీకాంత్‌ను హత్య చేసిన కేసులో పరారీలో ఉన్న నిందితురాలు అనితను అరెస్టు చేసి కోర్టులో హాజరు పర్చామని ధారూరు సీఐ భీమ్‌కుమార్ తెలిపారు. శనివారం చేవెళ్ల మండల పరిధిలోని కౌకుంట్ల గ్రామంలో నిందితురాలిని అదుపులోకి తీసుకొన్నామని తెలిపారు. సీఐ కార్యాలయంలో విచారణ చేపట్టగా నేరం ఒప్పుకొన్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పర్చామని తెలిపారు.

ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి

కోదండరాంకు వినతిపత్రం ఇస్తున్న టీవీవీ నాయకులు

బొంరాస్‌పేట, అక్టోబర్ 5: ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర కార్యదర్శి రవీందర్‌గౌడ్, నాయకుడు గోపాల్ శనివారం ఎమ్మెల్సీ కోదండరాంకు వినతిపత్రం అందజేశారు. పీఆర్సీ అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న ఐదు డీఏలు వ్వాలని, 317 జీవో బాధితులకు న్యాయం చేయాలని తదితర సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో టీవీవీ నాయకులు విజయకుమార్, జగదీశ్ పాల్గొన్నారు.

అఖిల భారత జాతీయ అధ్యక్షుడిని కలిసిన కృష్ణంరాజు

ఉదయ్ భాను బిట్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తున్న కృష్ణంరాజు

కొడంగల్, అక్టోబర్ 5: అఖిల భారత యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికైన ఉదయ్ భాను బిట్‌ను కొడంగల్ పట్టణానికి చెందిన యువజన కాంగ్రెస్ జాతీయ కోఆర్డినేటర్ కృష్ణంరాజు మర్యదపూర్వకంగా కలిశారు. శనివారం న్యూఢిల్లీలో ఉదయ్ భానును కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేసినట్లు తెలిపారు.

ధ్రువపత్రాలు లేని 40 వాహనాలు సీజ్

చిట్లపల్లి టోల్‌గేట్ వద్ద వాహన తనిఖీ నిర్వహిస్తున్న పోలీసులు

కొడంగల్, అక్టోబర్ 5: సరైన ధ్రువపత్రాలు లేని 40 వాహనాలను పోలీసులు సీజ్ చేసినట్లు ఎస్సై సత్యనారాయణ తెలిపారు. శనివారం మండల పరిధిలోని చిట్లపల్లి టోల్‌గేట్ ప్రాంతంలో కొడంగల్ సర్కిల్ పరిధిలోని పోలీసులు ముమ్మరంగా వాహన తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో సరైన ధ్రువపత్రాలు లేని 40 వాహనాలను సీజ్ చేసినట్లు తెలిపారు. సీఐ శ్రీధర్‌రెడ్డి ఆదేశాల ప్రకారం తనిఖీలు నిర్వహించామన్నారు. తనిఖీల్లో వాహనదారులకు చట్టపరిధిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఉండాల్సిన వాహన పత్రాలపై అవగాహన కల్పించామని తెలిపారు. వాహనానికి సంబంధించిన సరైన ధ్రువపత్రాలు తప్పనిసరిగా ఉండాలని, నంబర్ ప్లేట్ లేకుండా వాహనాలను నడిపిస్తే చట్టపరంగా చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు. హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. కార్యక్రమంలో బొంరాస్‌పేట, దౌల్తాబాద్ ఎస్సైలు రవిగౌడ్, రవూఫ్‌తో పాటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబ సభ్యులకు ఆర్థికసాయం

ఆర్థికసాయం అందజేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ నర్సింహులు

కులకచర్ల, అక్టోబర్ 5: మండల పరిధిలోని ఇప్పాయిపల్లికి చెందిన ఎర్రం యాదయ్య అనారోగ్యంతో దవాఖానలో చికిత్స పొందు తూ మృతి చెందారు. విషయం తెలుసుకొన్న గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ కురుంపల్లి నర్సింహులు రూ.3వేలు మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అనురాధబాల్‌రెడ్డి, గ్రామస్తులు నర్సింహులు, వడ్డె చిన్న వెంకటయ్య, మాల సత్యయ్య, గాదె మొగులయ్య, వెంకటయ్య, ఎర్రం శ్రీను, బోరింగ్ నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-331783-All

WANTED PLOTS

★ హైదరాబాద్, హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, పసుమాముల, అబ్దుల్లాపూర్‌మెట్, బాటసింగారం, శ్రీమిత్ర, జనచైతన్య, గ్రీన్‌సిటీ, మౌంట్ ఒపేరా, సింగరేణికాలనీలో ప్లాట్లు కొనబడును. No Broakers. 9553973999 / 6303049720.
NT-336725-All

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ముత్యాల పందిరిపై ఊరేగిన అనంతపద్మనాభస్వామి

హనుమంత వాహనసేవలో పాల్గొన్న భక్తులు

వికారాబాద్, అక్టోబర్ 5 : దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వికారాబాద్ ఆలంపల్లి అనంత పద్మనాభ స్వామి ఆలయంలో శనివారం స్వామివారి పల్లకీ సేవను భక్తులు నిర్వహించారు. రాత్రి ఆలయ పుర వీధుల్లో ముత్యాల పందిరిపై అనంతపద్మనాభస్వామిని ఊరేగింపు నిర్వహించారు. భక్తులు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు భక్తిశ్రద్ధలతో స్వామివారి ఊరేగింపును నిర్వహించినట్లు ఆలయ ధర్మకర్త పద్మనాభం, ఈవో నరేందర్ తెలిపారు. దసరా ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 6న శేషవాహన సేవ, 7న గరుడ వాహన సేవ, 8న చంద్రవాహన సేవ, 9న గజవాహన సేవ, 10న సింహ వాహన సేవ, 11న గరుడ వాహన సేవ, వసంతోత్సవం అనంతరం సింహ వాహన సేవ, 12న అశ్వవాహన సేవ కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
వికారాబాద్/పరిగి/ శంకర్‌పల్లి తాండూర్/కొడంగల్ } 80966 77668
ఇబ్రహీంపట్నం/మహేశ్వరం : 80966 77962